అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది: జేసీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని, ఆయన త్యాగ ఫలితమే,

-2లో



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 16, డిసెంబర్ 2023 | 8 పేజీలు

అంగన్‌వాడి లకు ఇచ్చిన హామీలు సీఎం నెరవేర్చాలి

సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు డిమాండ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి తన నిజాయితీని నిలబెట్టుకోవాలని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరం వద్దకెళ్లి సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను బెదిరించడం ప్రభుత్వ మూర్ఖత్వమే నని విమర్శించారు. ద్యోగాలు తొలగిస్తామని బెదిరిస్తే ఎవరు భయపడ రన్నారు. భయపడే రోజులు పోయాయన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్ వాడి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమించే దిశగా చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, శివరామకృష్ణదేవర, మాదిరాజు గంగాధర్, జ్యోతి చిన్నయ్య, సిపిఐ మండల కార్యదర్శులు దార్ల రాజశేఖర్, కేశం ప్రసాద్, ఆర్ సెల్వం కుమార్ పాల్గొన్నారు.

ప్రజలను భయపెట్టి దోచుకునేందుకే..

పోలీసులపై వైసీపీ గుండాల దాడులు

దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : ఇటీవల జిల్లాలో ఇంటలిజెన్స్ సీఐ అనిల్ కుమార్ పై జరిగిన దాడి మరువక ముందే ప్రొద్దుటూరు ఎస్సై హైమావతిపై ఇసుక మాఫియా దాడి చేసి గాయపరచడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో ల్యాండ్,స్యాండ్, వైన్, మైన్ మాఫియా విచ్చలవిడిగా దోపిడీ చేస్తుందన్నారు. అడ్డుకున్న వారిపై వైసిపి గుండాలు దాడికి తెగబడుతున్నారని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. జిల్లాలో భూమాఫియా అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. పంపకాల్లో వచ్చిన తేడా హత్యలు చేసుకునే వరకు దారితీసిందని పోలీసు అధికారులు నివేదికలు వెల్లడించినప్పటికీ వైసీపీ నేతల్లో మార్పు రాలేదన్నారు. ప్రొద్దుటూరులో బీసీ నాయకుడు నందం సుబ్బయ్యను పట్టపగలే వైసిపి నాయకులు హత్య చేయడం, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోబోయిన మహిళా ఎస్సై హైమావతిపై దాడి చేయడం, మరో కానిస్టేబుల్ పై కూడా దాడి చేయడం వెనుక భవిష్యత్తులో పోలీసులను కొడితే చర్యలు తీసుకునే దిక్కులేదు, సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడిది అనే సంకేతాలను వైసీపీ నాయకులు పంపేందుకే ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని వారు ఆరోపించారు. వరుస ఘటనల నేపథ్యంలో జిల్లా పర్యటనకు వచ్చిన డిజిపి స్పందించకపోవడం, జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోకపోవడం వైసిపి ప్రయోజనాలు తప్ప ప్రజల మాన ప్రాణాలకు రక్షణ కల్పించే ఉద్దేశం గానీ, సొంత డిపార్ట్మెంట్ పై జరుగుతున్న దాడిని ఎదుర్కొనే ఆలోచన గానీ ఉన్నతాధికారులకు లేనట్లు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు మైనారిటీలకు దళితులకు రక్షణ కొరవడిందన్నారు. ఊరుకుంటే ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. శాసనసభలో 151 మంది శాసనసభ్యులు ఉన్నారని విర్రవీగుతున్న వైసిపి నాయకులు పోలీస్ స్టేషన్లు వైసిపి కి అప్పజెబుతూ చట్టం చేయాలని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పోలీసులపై జరిగిన దాడులపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.వి సుబ్బారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు చర్యలు: జేసీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలు అన్నమయ్య జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పగడ్బందీ చర్యలు చేపడుతున్నామని ఇందుకు రాజకీయ పార్టీ నాయకులు అందరూ సహకరించాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి మరింత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మహిళా పోలీసులను ఏర్పాటు చేసి మహిళా ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలించడం జరుగుతోందని, జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందని తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గతంలో డిలీట్ అయిన ఓట్లను బిఎల్వోల ద్వారా పోలింగ్ స్టేషన్ ల వారీగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్డీఓలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళులు :

ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ... అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని, ఆయన త్యాగ ఫలితమే,

-2లో

జగన్ దుర్మార్గపు పాలనకు..

చరమగీతం పాడుదాం: బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడు దామని ఎమ్మెల్సీ బీటెక్ రవి పిలుపునిచ్చారు. పులివెం దుల పట్టణంలో శుక్రవారం నిర్వ హించిన బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెం టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందు లలో రాచరికపు పాలన సాగుతోందన్నారు. వైయస్ కుటుంబ సభ్యులు ఆడిందే ఆట పాడిందే పాట చందంగా పాలను నడుస్తోందన్నారు. ఎక్కడో లండన్ లో చూసిన జగన్ పులివెందులలో ఒక వీధిలో ఏర్పాటు చేయడం కోసం బోలె వార్డ్ పేరిట నిర్మాణం జరుగుతోందన్నారు. పులివెందుల ప్రాంతాన్నే లండన్ తరహాలో అభివృద్ధి చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కానీ పులివెందుల పట్టణంలో ప్రధాన రహదారిలో బోలె వార్డు ఏర్పాటు చేయడం పట్ల అక్కడి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ అధికార పార్టీ నాయకులు సమాధానం చెబుతున్నట్లు బీటెక్ రవి వెల్లడించారు. పులివెందుల పాత బస్టాండ్ నుంచి శ్రీవారి ఆలయం వరకు నాలుగున్నర ఏళ్లుగా అభివృద్ధి పనుల పేరిట అక్కడి వ్యాపారం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వాహనాలు కూడా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని బీటెక్ రవి గజమెత్తారు. రాచరికపు వ్యవస్థను అంత మంది ఇస్తేనే కానీ పులివెందుల ప్రాంతం ప్రశాంతంగా ఉండదన్నారు. ప్రజలు ఆలోచించి రాబోవు ఎన్నికల్లో దుర్మార్గపు పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఆయన కోరారు.

మహిళలకు ఆత్మస్థైర్యం ఎంతో ముఖ్యం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : మహిళలకు ఆత్మస్థైర్యం ఎంతో ముఖ్య మని పేర్కొ న్నారు ప్రముఖ న్యాయవాది కె.శిరీష రెడ్డి, శుక్రవారం స్థానిక అన్న మాచార్య ఇంజనీరింగ్ కళాశా లలో మహిళ సాధికార తపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది శిరాష రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిళలకు ఆత్మస్థైర్యంతో పాటు, మానసిక ధృఢత్వం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవా లని మరియు మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలన్నారు. చదువుతో పాటు నడవడిక సంస్కారం అలవర్చుకోవా లన్నారు. ప్రతి మహిళ చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్ళాలని, మహిళలపై జరిగే అత్యాచారాలు, దాడులను అరికట్టి నిందితులకు కఠిన శిక్షలు వేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, సివిల్ విభాగాధిపతి చందన పాల్గొన్నారు.

మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర - రాజంపేట: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయు డు అమరజీవి పొట్టి శ్రీరాములు అని వైయస్సార్సీపి వాణిజ్య విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్, వాసవి సహృదయ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు శరత్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సంద ర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని జౌళి బజారులో ఉన్న టువంటి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో కూడా శ్రీ పొట్టి శ్రీరాములు గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర్య సమర యోధునిగా గుర్తింపబడ్డారని తెలిపారు. వీరి జీవితం అందరి కీ ఆదర్శం అని, ఆయన ప్రతి ఒక్కరికి చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సనిశెట్టి మురళి, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక విద్యుత్ కార్యాలయం లో విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలోవిద్యుత్ పొదుపు పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ మూడు రోడ్ల కూడలి నుండి పట్టణంలోని పొట్టి శ్రీరాములు వీధి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ చాంద్ భాషా మాట్లాడుతూ విద్యుత్ పొదుపు పాటిద్దాం నిరంతరం నానత మైన విద్యుత్ పొందుదాం అన్నారు. పల్లె పల్లెలో విద్యుత్ వెలుగులు రాష్ట్ర అభివృద్ధికి ప్రతీకలు అని తెలిపారు. ప్రతి ఇంట బయట ఎల్ఈడి దీపాలు వాడుదాం ఆర్థికంగా గాను లబ్ధి పొందుదాం విద్యుత్ పొదుపు రేపటి భవిష్యత్తుకు మలు పు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఈ సాగర్ లైన్ ఇన్స్పెక్టర్లు అసిస్టెంట్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనివి

(మొదటిపేజీ తరువాయి) కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ 1న ఏర్పడిందన్నారు. అనంతరం, తెలంగాణ ప్రాంతంలో తెలుగు మాట్లాడే జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధ రణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీ యుడన్నారు. ఇటువంటి మహనీయుల జయంతి, వర్ధంతి ఈ సందర్భంగా వారి జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో, దేశ భక్తితో మెలగాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిఆర్ఓ సత్యనారాయణ, బీసీసంక్షేమ శాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల చదువులపై విషంచిమ్మే రాతలు రాయడం మానుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: పేదల చదువులపై ఈనాడు వ్యవస్థాపకులు రామోజీరావు విషంచిమ్మే రాతలు రాయ డం మానుకోవాలని వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లల భవిష్యత్తు బాగుండాలని, కార్పొరేట్ స్థాయి విద్య అందరికీ అందాలనే ఉద్దేశ్యం తోనే జగన్ మోహన్ రెడ్డి గారు విద్యార్థులకు ట్యాబ్ లు అందజేయడం జరిగిందన్నా రు. కోట్ల రూపాయల ఖర్చుతో మెరుగైన విద్యా బోధన కోసమే బైజుస్ తో ఒప్పందం కుదుర్చు కోవడం అదే విధంగాట్యాబ్ లో మిగతా అప్లికేషన్ లు ఇన్స్టాల్ చేయకుండా పటిష్ట రక్షణ కల్పించడం జరిగిందన్నారు. మెరుగైన విద్యకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునే ప్రభుత్వం పిల్లకు ట్యాబ్లు అందిస్తోందన్నారు. ఇంతకు మునుపు ఏ ప్రభుత్వం తీసుకోని విప్లవాత్మక నిర్ణయాలు మార్పులు విద్యా వ్యవస్థలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకుందన్నారు. వాటి పై కూడా రాజకీయం చేయడం హాస్యాస్పదంగా ఉందని, నాడు నేడు క్రింద స్కూళ్లను సుందరంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల లో ఇంగ్లీష్ మీడియం చదువుల ద్వారా రాష్ట్రం లో ప్రక్షాళన దిశ గా విద్యా విధానం మార్పులు చేయడం జరిగిందని తెలిపారు. కుల పిచ్చి జగన్ మీద అహంకారపూరిత ఉద్దేశ్యము తోనే రామోజీ తన మీడియా లో , చివరకు పిల్లల చదువు లను కూడా వదలకుండా విషం చిమ్మే రాతలు రాయడం మానుకోవాలని లేకపోతే ప్రజలే సరైన గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే ఉంటాయని వైఎస్ మనోహర్ రెడ్డి మరోమారు హెచ్చరించారు.

జెఎన్టియులో బీటెక్ ఫలితాల విడుదల

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్టియు కళాశాలలో శుక్రవారం బీటెక్ ఫలితాలను విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్, డిసెంబర్ -2023 నెలలో నిర్వహించినటువంటి బీటెక్ నాలుగవ సంవత్సరం మొదటి సెమిస్టర్ (ఆర్20) రెగ్యులర్,బీటెక్ మొదటి,2ండవ సంవత్స రం మొదటి సెమిస్టర్(ఆర్ 15 మరియు ఆర్ 19)సప్లిమెంటరీ, బీటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ (ఆర్20) సప్లిమెంట రీ పరీక్ష ఫలితాలను విడుదల చేశామన్నారు. రెగ్యులర్ పరీక్షలకు 358 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 315 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు, సప్లిమెంటరీ పరీక్షలకు 177 మంది నమోదు చేసుకోగా 50 మంది ఉత్తీ ర్ణత అయినట్లు తెలిపారు .ఈ ఫలితాలను కొద్ది సమ యంలోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభా గాధిపతులైన డాక్టర్ ఎస్ .హుస్సేన్ వల్లి, డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణ లను ప్రిన్సిపల్ అభినందిం చారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యా ర్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను,, పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

అంగన్వాడీల ఉసురు తగిలితే ..

ఏ ప్రభుమైనా గద్దె దిగాల్సిందే

విశాలాంధ్ర-రాయచోటి: అంగన్వాడీల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా నాలుగవరోజు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణ కేంద్రంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు సంఘీభావంగా రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తమ సంఘీభావాన్ని తెలిపి, వైసీపీ ప్రభుత్వంపై తమదైన శైలిలో ధ్వజమెత్తారు. అనంతరం ధర్నాలో పాల్గొన్న అంగన్వాడీలకు, ఆయాలకు దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వయంగా అందరికీ ఆయనే వడ్డించారు. ఈ సందర్భంగా మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు ఎడాపెడా హామీలిచ్చి, నేడు అధికారకాలం ముగుస్తున్నా నేటికీ అంగన్వాడి అక్కచెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేత నాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటిమీద వ్రాతలుగా మిగిలిందని అంగన్వాడి వర్కర్లు, వెల్ఫేర్లు, మినీ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపా యలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం, మినీ సెంటర్లకు మెయిన్ సెంటర్ లుగా మార్చి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వా నికి డిమాండ్ చేశారు. గత 48 సంవత్సరాల నుంచి గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న కనీసం ఉద్యోగ భద్రత లేదని వీరికి లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని, సంక్షేమ పథకాలు అమలు చేయ డం లేదని, అలాగే ముఖ్యంగా రకరకాల యాపులు తెచ్చి అంగన్వాడీలకు పని భారం పెంచారని ధ్వజమెత్తారు. గత మూడు సంవత్సరాల నుండి అంగన్వా డీలకు రావలసిన బకాయిలు ఇవ్వకుం డా కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ల పర్య వేక్షణ పేరుతో అనేకమంది విజిట్ల పేరుతో అవమా నిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని సర్వీసులో ఉండి చనిపోయిన కనీసం ఆ కుటుంబాలను ఆదుకునే పరిస్థితి లేదని తెలిపారు. ఇప్పుడైనా ఈ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే వారి ఉసురు తగిలితే ప్రభుత్వాలు ఏవైనా గద్దె దిగే పరిస్థితి వస్తుందని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు టిడిపి నేతలు రమణా రెడ్డి, నాగార్జున రెడ్డి, షాహుల్, ఉమేష్, షరీఫ్, మహబూబ్ బాష, అంజినేయులు రెడ్డి, శేఖర్ రెడ్డి, పలువురు అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు

అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : తెలుగు మాట్లాడే ప్రజల కొర కు ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలని తన ప్రాణా లు సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అమర జీవి పొట్టి శ్రీరాములు అని కొండ పాలకొండయ్య ట్రస్ట్ చైర్మన్ కొండా సుబ్బయ్య అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి సందర్భంగా కడప నగర అమ్మవారి శాల వీధిలో ఉన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కొండా సుబ్బయ్య మాట్లాడు తూ తెలుగు మాట్లాడే ప్రజల కొరకు ఒకే రాష్ట్రంగా ఉండేటందుకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టే విజయాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్క తెలుగు ప్రజలు గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరిముల్లా, ప్రముఖులు రవిశంకర్ మెహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి పూజ

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లె మండల పరిధిలోని జి కె రాచ పల్లె లోని ఉన్నత పాఠశాల సమీపంలో అయ్యప్ప స్వామి పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప మాల ధారణ దీక్ష చేపట్టిన భక్తుడు సహదేవ రెడ్డి తన గృహంలో అయ్యప్ప, వినా యక, సుబ్రమణ్య స్వామి చిత్రపటాలు ఏర్పాటు చేసి వాటికి పూలతో అలంకరించి పటం పూజ చేయించు కున్నారు. అయ్యప్ప మాల ధారణ దీక్ష గురుస్వాములు శివయ్య, ధనుంజయ రెడ్డిలు కలశ పూజ చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి భక్తుడు సహ దేవ రెడ్డి చే అభిషేకం చేయించారు. ఈ సందర్భంగా పూజకు హాజరయిన అయ్యప్ప, గోవింద మాలధారణ భక్తులు స్వామి, అమ్మవార్ల భక్తి గీతాలు ఆలపించారు. అయ్యప్ప,గోవింద నామస్మరణలు చేస్తూ పూజలో పాల్గొ న్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారంను సహదేవ రెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.

.. పోలింగ్ నిర్వహణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి) కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ 1 న ఏర్పడిందన్నారు. ఇటువంటి మహనీయుల జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో, దేశ భక్తితో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, బీసీసంక్షేమ శాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
OFFICE OF THE PRINCIPAL
GOVERNMENT MEDICAL COLLEGE :: KADAPA

RECRUITMENT TO VARIOUS POSTS IN GMC, PULIVENDULA, GGH PULIVENDULA, IMH KADAPA & CANCER CARE CENTRE KADAPA ON CONTRACT BASIS.
Notification No.01/Combined Recruitment/ KDP/ 2023, Dated :15.12.2023

Application are invited from the eligible candidtes for recruitment to various vacant posts in the Health Institutions of erstwhile YSR District under the control of the Principal, Govt. Medical College, Pulivendula, The Superintendent, Govt. general Hospital, Pulivendula, the Superintendent Institute of Mental Health, Kadapa & The Superintendent Cancer Care Centre, Kadapa on Contract Basis initialy for a period of one year.

Application form and other details (Prospectus) are available in YSR Kadapa District Website

htt/s://kadapa.ap.gov.in

Interested and eligible candidates are directed to download the application form from the above said website and to submit their filled in applications in the O/othe Principal, Governtment Medical College, Kadapa from 16.12.2023 to 21.12.2023. Betwewn 10:30 A.M to 5:00 P.M.(Except 17.12.2023 which is public holiday)

Sd/- Principal
Govt. Medical College, Kadapa

Sd/- District Collector & Magistrate, Kadapa

సేవా గుణం అలవార్చుకోవాలి

విశాలాంధ్ర–గాలివీడు: సేవా గుణం ప్రతి ఒక్కరూ కలిగివుండాలి అని వై.కా.పా.మండల కన్వీనర్, వైస్ యం.పి.పి .మిట్ట పల్లి యధు భూషణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రము నుండి శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాముల బృందానికి అమీన్ మెడికల్ స్టోర్ యాజమాన్యం ఆధ్వర్యం లో ఉచితంగా మెడికల్ కీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న యదు భూషణ్ రెడ్డి మాట్లాడుతూ పరమత సహనం, సమాజం పట్ల సేవగుణం కలిగి ఉండటం మంచిది అని అమీన్ మెడికల్స్ వారు చేయు సేవకార్యక్రమాలు ఎంతో ఉపయోగ కరమైనవి అని శబరిమల కు వెళ్తున్న స్వాములు అందరు జాగ్రత్తగా వెళ్లి దర్శనం చేసుకొని క్షేమంగా ఇంటికి రావాలని కోరుకుంటున్నా మన్నారు.తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్, జయరాం, రమణ,ఉపేంద్ర ,అయ్యప్ప స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ రాష్ట్రానికి జగనే సీఎం

విశాలాంధ్ర -మైలవరం: రాబోయే ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి ఎన్నిక అవుతారని మండల అధ్యక్షురా లు చెరెడ్డి సావిత్రి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎంపిపి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి శుక్రవారం సాయంత్రం విశాలాంధ్ర ప్రతి నిది తో మాట్లాడుతూ మండల ములోని గ్రామసచివాలయం లలో నవంబర్ నెల 24వ తేదీన బెస్తావేములలో ప్రారంభం అయి ఈ నెల 14 వ తేదీ మైలవరం లో ముగిసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ నే ఎందుకు కావాలి కార్యక్రమం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేశారని ఈ సందర్భంగా మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రములో కూడా లేవని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా నవరత్నాలు లలోని పథకాలను వాలంటీర్ల ద్వారా ఇంటింటికి పంపిణి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డిల సహకారంతో మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతు న్నాయని అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే, ఎంపీ కు ఎంపిపి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికైన సంక్షేమ పథకాలు అందుకుంటే గ్రామ సచివాలయంలలో లేదా మండల కేంద్రమైన మైలవరం లో వున్నా మండల అధ్యక్షురాలి కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.

పోలీస్ దేగ కళాజాత

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఒంటిమిట్ట మండలము, చింతరాజుపల్లె పంచాయతీ పరిధిలో పట్రపల్లె గ్రామంలో "పోలీస్ దేగ కళ జాత" టీం ఇన్చార్జ్ అయినా నరసరామ్, హెడ్ కానిస్టేబుల్ మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎర్రచందనము అక్రమ కార్యకలాపాల వలన జరిగే నష్టాలు గురించి ప్రజలకు తెలియపరిచేందుకు అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా పోలీస్ కళ జాత సిబ్బంది నాటక రూపంలో ఎర్రచందనం అక్రమంగా రవాణా చేయడము, నిలువ చేయడము, కార్యకలాపాల్లో పాల్గొనడం వలన జరిగే నష్టాల గురించి, నేరాలు చేయడం వలన ఎలాంటి ఇబ్బందులు పడాల్సి వస్తుంది మొదలగు విషయాల గురించి ప్రజలకు తెలిపారు. ప్రజలంతా సత్ప్రవర్తనతో మెలగాలని, పిల్లలను మంచిగా చదివించుకొని ఉన్నత లక్ష్యాల వైపు వారిని తీసుకుని వెళ్లాలని, జీవన విధానాన్ని మెరుగుపరుచు కోవాలని, అదేవిధంగా ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకూడదని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీస్ సహాయం తీసుకోవాలని వివిధ అంశాల గురించి నాటక రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, ఒంటిమిట్ట ఎస్సై మధుసూదన్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం వాలంటీర్ వ్యవస్థ

గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని స్థాపించిన జగన్:ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : జాతిపిత మహాత్మా గాంధీ కలలు గన్న స్వరాజ్యాన్ని నేడు సీఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి వాలంటీర్ వ్యవస్థ ద్వారా నెరవేర్చా రని దేశానికి ఆదర్శమని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఒంటి మిట్టలోని షాదీఖానాలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ముందస్తు పుట్టిన రోజుగా వాలంటీర్లకు తన సొంత నిధులతో ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ ఆధ్వర్యం లో ఒంటిమిట్ట మండల వైసీపీ కన్వీనర్ గజ్జెల శ్రీని వాసులు రెడ్డి సారథ్యంలో 175 మంది వాలంటీర్ల కు రెండు జతల దుస్తులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 21న పుట్టినరోజు సందర్భం గా ముందస్తుగా అన్ని మండలాల్లో జగన్ మోహన్‌రెడ్డి వాలంటీర్లకు రెండు జతల దుస్తులు పంపిణీ చేస్తున్నామని ఈ వాలంటీర్ వ్యవస్థ జగన్ మోహన్‌రెడ్డి తెచ్చినప్పటి నుండి ప్రతి సంక్షేమ పథకం నిరుపేదలకు అందుతున్నాయని వృద్ధాప్య పింఛన్లు, వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లను ఇంటికిపోయే వ్యవస్థ ఏర్పాటు చేశారని వాలంటీర్లు ఎంతో కష్టపడి ఈ నాలుగున్నరేళ్ళ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వాలంటీర్లకే దక్కుతుం దన్నారు. మా సొంత నిధులతో ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ నిధులతో ఈ ఆరు మండలాల్లో పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ గజ్జెల శ్రీనివాసులు రెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, చెంచుగారిపల్లె ఎర్రబల్లె సుబ్బారెడ్డి, చెంచుగారిపల్లె ఆర్ఎం చంద్రసుధాకం "రెడ్డి, చేలూరు శేషారెడ్డి, కోఆప్షన్ మెంబర్ రఫీ, మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా, డీలర్ మస్తాన్, తాజురుద్దీన్, మసీదు ముతవలి సత్తార్, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఏసీసి రైతులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే :టీడీపీ

విశాలాంధ్ర -మైలవరం : అధికారంలోకి రాగానే ఎసిసి భూ బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చి మరచిపోయారని మండల టీడీపీ యువనాయ కుడు మల్లెల రవీంద్ర రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో ప్రతి పక్ష నేతగా వున్నా జగన్ అధికారంలోకి రాగానే సిమెంట్ పరిశ్రమ నిర్మాణం చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నాలుగు సంవత్సరములు గడుస్తు న్న ఎమ్మెల్యే, సీఎం జగన్ రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాట తప్పను మడిమ తిప్పను అని చెప్పే సీఎం జగన్ ఎసిసి రైతుల విషయం లో మాట తప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. సిమెంట్ పరిశ్రమ పేరు తో వద్దిరాల, గొల్లపల్లి, జి. ఉప్పలపాడు, రేగడిపల్లె, చిన్నవేంతుర్ల మొదలైన గ్రామాలకు చెందిన రైతుల వద్ద తక్కువ ధరతో భూములు కొనుగోలు చేసి నేటికీ ఇరవై సంవత్స రములు పూర్తి అయినా కూ డా ఎందుకు ఎసిసి యాజ మాన్యంపై చర్యలు తీసుకోలే దో చెప్పాలని ప్రభుత్వం ను ప్రశ్నించారు. కొండా పురం మండలంలో కూడా గండికోట ప్రాజెక్టు కు ముంపు అయినా గ్రామాలలో ఇప్పటికి కూడా నష్టపరిహారం చెల్లింపులో నిమ్మకు నిరీతినట్టు వ్యహరిస్తున్నారని ఇది సరియైన పద్ధతి కాదని హితవుపలికారు. ఇప్పటికి అయినా బుద్ధి తెచ్చుకొని ఎసిసి యాజమాన్యం పై చర్యలు తీసుకోని భూ బాధిత రైతులకు న్యాయం చేయాలనీ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో భూపేష్ రెడ్డి ఎమ్మెల్యే కాగానే మొదట ఎసిసి భూ బాధితులకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కాబట్టి రైతులందరు కూడా భూపేష్ కు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు.

18 వరకు మలబార్ గోల్డ్ లో ఆర్టిస్ట్రీ షో

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం లో ఈనెల 15 నుండి 18 వరకు నిర్వహి స్తున్న "ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో" ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన అని ప్రముఖ 10 రూపాయల వైద్యులు డాక్టర్ నూరి పరి పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో భాగంగా బంగా రం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రద ర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా.నూరి ఆర్టిస్ట్రీ షోని వినియోగదారులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ , డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం, పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి మహిళామణుల మనసు దోచుకునేలా ఉందన్నా రు."ప్రెష్యా" జాతిరత్నాభరణ ణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్య తతో తయా రైన ఆభరణాలు ఆకట్టుకునే లా ఉన్నాయ న్నారు. "జోల్" అధునాతన డిజైన్లతో తేలి కపాటి ఆభర ణాలు" డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదా యం వ్యక్తం చేసేలా ఆభరణాలు ఉన్నాయని చెప్పారు.ఈనెల 18 వరకు నిర్వహిస్తున్న ఈ ఆభరణాల ప్రదర్శనను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాజిక సేవ దృక్పథంతో మలబార్ యాజమా న్యం చేస్తున్న కార్యక్రమాలను అభినందనీయమని కొనియాడారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజర్ లెసన్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో భాగంగా, పాత మైన్ డైమండ్ ఆభరణాలు మార్పిడిపై వినియోగదారులు 100% విలువను పొందవచ్చని తెలిపారు . అలాగే కొత్తగా కొనుగోలు చేసిన డైమండ్ విలువపై 25% వరకు తగ్గింపు ,22 కారెట్ల పాత బంగారం మార్పిడి పై 0 % తగ్గింపును పొందవచ్చని వివరించారు. నమ్మకం, పారదర్శకత ,నాణ్యతకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కట్టుబడి ఉందన్నారు . ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

చెలరేగిన మంటలు – ఆందోళన చెందిన కార్మికులు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని చిన్నకొమెర్ల గ్రామంలో వున్నా దాల్మియా సిమెంట్ పరిశ్రమలో శుక్రవారం తెల్లవారుజామున డంపిగ్ యార్డ్ లోని వెస్ట్ మెటీరియల్ లో ఒక్క సారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు మరియు చుట్టుపక్కల వున్నా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురైయ్యా రు. వెంటనే స్పందించి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, యర్రగుంట్ల, ఆళ్లగడ్డ నుండి 8 అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఎక్కువ మంటలు చెలరేగకుండా ప్రొక్లైనర్ లతో కాలుతున్న చెత్తను వేరు చేశారు. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకు న్న జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి, తలమంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ రెడ్డి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. మంటలకు కారణం తెలియాల్సివుంది.

నందకిషోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శరత్‌బాబు

విశాలాంధ్ర -రాజంపేట: సామాజిక సేవ కుడిగా, ఫ్యూ చర్ మైండ్స్ కరస్పాండెంట్ గా నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్న నందకిషోర్ జన్మదిన సందర్భంగా శుక్రవారం వాసవి సహృదయ సేవా ట్రస్ట్ అధ్యక్షులు శరత్ బాబు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లా డుతూ నాకు అత్యంత ఆప్తులు అయినటు వంటి నందకిషోర్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షుడిగా గతంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు.

ఆరోగ్యకరమైన కాన్పులు చేపట్టండి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్యకరమైన కాన్పులు చేపట్టాలని వైద్యాధికారి డాక్టర్ కొండయ్య తెలిపారు. శుక్రవారం సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేపట్టారు.. సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం చిన్న బిడ్డకు జన్మనిచ్చిన తల్లితో ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.. అనంతరం రికార్డులను పరిశీలించారు. వైద్య పరీక్షలపై పలు సూచనలు సలహాలను ఇచ్చారు. మాతా శిశు మరణాలను తగ్గించే దుకు ముందస్తుగా గర్భవతులను బాలింతల ను గుర్తించి ఆరోగ్యకరమైన సూచనలు సలహాలను అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య పరీక్షలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి మధుసూదన్ రెడ్డి సంబేపల్లి ప్రాథమిక వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర–అట్లూరు : ఆటో కార్మికులకు జీవో నెంబర్ 21, 31 లను రద్దుచేసి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ దగ్గర ఆటో కార్మికులతో సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ భారీగా పెంచిన డీజిల్ పెట్రోలు,వంట గ్యాస్, విద్యుత్ చార్జీలు ధరలు తగ్గించి ,డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు ఆటో డ్రైవర్లు కుటుంబాలు అగమ్యగోచరంగా తయారయ్యా య న్నారు.అ ద్దె ఇళ్లల్లో ఉంటున్నామని, ఆటోను తోలగా వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు కూడా సరిపోలేదని, బాడుగులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇన్సూరెన్స్ రేట్లు తగ్గించాలని, బిఏ, బీకాం, ఎంఏ చదువుకొని ఎలాంటి ఉపాధి లేక ఆటో నడుపుతున్న కార్మికులకు ఈ ప్రాంతంలో ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు భాషా రమణ నరసింహులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు నిరసనకు పుత్తా చైతన్యరెడ్డి సంఘీభావం

విశాలాంధ్ర కమలాపురం : అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని అణిచివేసేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించడం నిరం కుశ వైఖరి, నియంత పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తనయుడు యువ నాయకుడు పుత్తా కృష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యుడు పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల కు టిడిపి యువ నాయకుడు పుత్త చైతన్య రెడ్డి నాయకులు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమం లో ఏఐటీయూసీ క్లస్టర్ కార్యదర్శి రాణి అధ్యక్షురాలు జ్యోతి కార్యదర్శి టిడిపి మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి నియోజకవర్గం రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి మాజీ ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నరసింహారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు ఆశా వర్కర్లు టీచర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు మద్ధతు

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. బ్రహ్మంగారి మఠం కేంద్రంలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న ఆందోళన కార్య క్రమం వద్దకు నాయకులు వెళ్లి అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు సంపూర్ణమద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మంజుల, అనురాధలు మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలు కోరుతున్న న్యాయమైన డిమాండను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణం పరిష్కరించాలని, సమ్మెను నిర్వీర్యం చేసే కుట్రను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపా రు. ఈ సమ్మెలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రభావతి, జయలక్ష్మి, లత, శ్రీదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎఫ్‌సి హట్ బ్రాంచిని ప్రారంభించిన వైస్ ఎంపిపి



విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండల కేంద్రం టౌన్ రైల్వే స్టేషన్ రోడ్డులోని చందన్ సినీమా థియేటర్ (పాత హాల్) సమీపంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అధ్వర్యంలో ఎంఎఫ్ సి హట్ బ్రాంచి అధినేత కె.ప్రసాద్ అధ్వర్యంలో 2 వ బ్రాంచిని డైనమిక్ లీడర్ వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడిగి శివయ్య ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు,యువ నాయకులు కంచర్ల రమణారెడ్డి,ఉప్పరపల్లి సర్పంచ్ ఆనాల చంగల్ రెడ్డి, దాడిశెట్టి సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి :బీజేపీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయం వద్ద ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇంచార్జ్ గొర్రె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షులు శశి భూషన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ బిల్లులతో పాటు, రక రకాల పన్నులు పెంచి, పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం మోపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నాలుగున్నర సంవత్సర కాలంలో 8సార్లు విద్యుత్‌బిల్లులు 3రెట్లు అదనంగా పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి 84వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలు చెల్లించాలన్నారు. విద్యుత్ డిస్కంలు నష్టాలలో నడుస్తున్నాయని అన్నారు. రైతాంగానికి 9గంటల ఉచిత విద్యుత్ అందిచాల్సిఉండగా వ్యవసాయ మోటార్లు బిగించి రైతాంగాన్ని నట్టి విరుస్తున్నా రన్నారు. నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం లేదన్నారు. మద్య నిషేధం చేస్తానని చెప్పిన జగన్ రాష్ట్రంలో మద్యాన్ని ఏరైలు పారుస్తున్నారన్నారు. రాష్ట్రంలో అవినీతి పెచ్చు పెరిగి పోయిందని, భూమాఫియా, శ్యాండ్ మాఫియాతో పాటు అనేక ప్రాంతాలలో క్రికెట్‌బెట్టింగ్, జూదం, మట్కాను అధికార పార్టీ కనుసన్నల్లో నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఈ సర్కారును దించితే తప్ప ప్రజలు బాగుపడరని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి సీవి జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇంచార్జ్ ఉట్టి శ్రీనివాసులు, కో–కన్వీనర్ పర్లపాడు గౌరిశంకర్, పట్టణ అధ్యక్షులు నరేంద్రరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఏఎస్ఐకు వినతిపత్రం

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ అను బంధం అంగ న్వాడి సమ్మెలో 4వ రోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని ఏఐఎస్‌ఐకు వినతిపత్రం అందచేశారు. అంగన్వాడి నాయకుల్లు అనురాధ, మంజులలు మాట్లాడుతూ మూడోరోజు అయిన గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని డ్వాక్రా, సచివాలయం సిబ్బంది కలిసి మండలంలోని 51అంగన్వాడి స్కూళ్లను మూసివేసి బీగాలు పగులగొట్టి దౌర్జన్యంగా వారి బీగాలే వేసి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, న్యాయమైన డిమాండ్లపై అంగదన్వాడి కార్యకర్తలు సమ్మెలు చేస్తుంటే ఈ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలని పగులగొట్టే దిశగా ముందుకు పోతుందని, అంగన్వాడీలలో ఉన్న సరుకులలో ఏమైనా వ్యత్యాసం జరిగితే సచివాలయం, డ్వాక్రా సిబ్బంతిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, అజయ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ రైల్వే స్టేషన్ రోడ్డులోని స్టేట్ బ్యాంకు సమీపంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద శుక్రవారం ఉదయం జనసేనపార్టీ సీనియర్ నాయకులు ముత్యాల కిషోర్ కుమార్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా జనసేనపార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ జనసేనపార్టీ సైనికులకు, ప్రజలకు, టిడిపి, నాయకులకు, కార్యకర్తలకు కలిసొచ్చే వారికందరికీ అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేసి జనసేనపార్టీని బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేనపార్టీ సైనికులు శివకుమార్, సుబ్బరాయుడు, శ్రీధర్, ప్రభాకర్, దినకర బాబు, జ్యోతి,మహేష్ ,శంకరయ్య, దాశరథి, సభాపతి, నవీన్, హేమ్ రాజ్, మణి, రామ్మూర్తి, రమణ, హరిబాబు, అమర్ నాథ్, నవీన్, విశ్వనాథ్, రాజగోపాల్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి: రమేష్‌రెడ్డి

విశాలాంధ్ర–గాలివీడు: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందిందని తిరిగి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందు తుందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తూముకుంట పంచాయతీలో పర్య టించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనకబడి ఉన్నదని దీనికంతటికి కారణం వైసీపీ ప్రభుత్వం అలంభించే విధానాలేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అవినీతి ,అక్రమాలు పెరిగిపోయాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బిసి ఎస్సి ఎస్టి మైనార్టీల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని కానీ ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం వాటన్నిటిని రద్దు చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వం ఒక పక్క విద్యుత్ ఛార్జీలను పెంచుతూ మరొక పక్క నిత్యవసర రాలు ధరలను పెంచడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించ డంతో పాటు నెలకు 1500 రూపాయలు కుటుంబం లోని ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలికుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మంద పాటి రవీంద్రబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,మాజీ సర్పంచులు భద్రప్ప నాయుడు, చిన్నపరెడ్డి, మాజీ ఎంపీటీసీ శేషారెడ్డి, టిడిపి నాయకులు నాగేశ్వరరావు, రామాంజల్ రెడ్డి, మాజీ వక్ఫ్‌బోర్డ్ నెంబర్ మహబూబ్ బాషా, ప్రభాకర్ రెడ్డి రెడ్డప్ప రెడ్డి, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర –రాజంపేట: హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అంగన్వాడీల నాల్గవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం నాయకులు పూల భాస్కర్, జనసేన పార్టీ నాయకులు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సికిందర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి శ్రీహరి, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రాజు తదితరులు నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని బలవంతంగా తెరిచిన: సిడిపిఓ

సిడిపిఓ సుజామణి శుక్రవారం పట్టణంలోని కొలిమి వీధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని బలవంతంగా తెరవడంతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవి కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ తాటాకు చప్పులకు భయపడేది లేదని, అధికా రులు బెదిరింపు ధోరణి మానుకోవాలని హెచ్చరించారు.

ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వస్తాం

విశాలాంధ్ర–జమ్మలమడుగు : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జమ్మల మడుగు మండలం అంబవరం గ్రామానికి విచ్చేసిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బ రామిరెడ్డి, కడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి గారికి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి కి గ్రామ ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం భూపేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండావిష్కరణ చేసి అనంతరం రాముల దేవాలయం, ఆంజనేయ గుడి లో భూపేష్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పోట్లదుర్తి సీఎం. సురేష్ నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, రామయ్య, గోపాల్, శ్రీనాథ్,అనంత నాయుడు,రమేష్, రాజు, చిన్న,గంగయ్య,నారాయణ నాయక్, రామ స్వామి నాయక్,శ్రీనివాసులు, సర్పంచ్ సుజాత భాయ్,హరి ప్రసాద్, చౌదయ్య, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అమరజీవి ఘననివాళులు

విశాలాంధ్ర - రాజంపేట: అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాల మేరకు రాజం పేట పట్టణంలోని జోలిబజార్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి టిడిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్, మాజీ పట్టణ అధ్యక్షుడు తరిగోపుల సంజీవరావ్, పార్లమెంటు అధికారి ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, బీసీ సెల్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇడిమ దకల కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మనుబొలు వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మన్నూరు పీరు సాహెబ్, పట్టణ ఉపాధ్యక్షుడు గూడూరు హరి, బూత్ కన్వీనర్ బాలాజీ, పాల ప్రకాష్, చింతల హరీష్, ఎన్టీఆర్ కేశవ, మల్లెం నరేష్ రాయల్, గ్రామ,వార్డ్ కమిటీ అధ్యక్షులు తేజాల ఆనంద్, మండెం కరిముల్లా, పసుపులేటి పెంచలయ్య, రమణ రాజు, ఐటీడీపీ మేడా ముని బాలసుబ్రమణ్యం, తెలుగుయువత సునీల్ శెట్టి, దుగ్గినేని చంద్రబాబు నాయుడు, బిసిఆర్ సునీల్ పాల్గొన్నారు.

రాముని అక్షింతలు, కరపత్రాలు ప్రతి ఇంటికి చేర్చాలి

విశాలాంధ్ర-రామాపురం:. అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అచ్చింతలు. అచ్చింతలు.రాముని పటం. కరపత్రాలను ప్రతి ఇంటికి చేర్చాలని విహెచ్పి అధ్యక్షులు ఎస్ఆర్ ఆంజనేయ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో శ్రీ హరిహర ఆలయం నుంచి శుక్రవారం విహెచ్పి ఆధ్వర్యంలో పురవీధుల కుండా శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 13 గ్రామ పంచాయతీలకు చేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి. మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి. స్థానిక సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి. సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి. ఆదినారాయణ రెడ్డి. గౌరవ అధ్యక్షులు ఏ చిన్న రెడ్డి ఉపాధ్యక్షులు దామోదర్ నాయుడు అన్నమయ్య జిల్లా బజరంగదల్ సంయుక్త వీరారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సార్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను 13 గ్రామాలకు చేర్చడం జరిగిందని వీటిని జనవరి 1 నుండి మొదలై జనవరి 12 వరకు ఈ కార్యక్రమం గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి సభ్యులు దామోదర్ నాయుడు భాస్కర్ రెడ్డి కళాకారులు ఆచారి, ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయ మని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి లు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వారు రోగులను పరామర్శించారు. అనంతరం పలు వార్డులను కలియతిరిగారు. ఆస్పత్రిలో జ్వరంతో చికిత్స పొందుతున్న దిగుపల్లి నరసింహారెడ్డి, పుల్లయ్యలను కలుసుకొని ఆస్పత్రి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు బాగా ఉన్నట్లు సేవలు కూడా బాగా అందుతున్నాయని రోగులు చెప్పినట్లు వారు వెల్లడించారు ప్రజా సంక్షేమం ప్రజారోగ్యం మాకు ప్రధానమని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చినట్లు వారు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.

లెక్చరర్ ఉద్యోగాలు కేవలం నోటిఫికేషన్ ద్వారానే భర్తీ చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జూనియర్ డిగ్రీ పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగాలను నోటిఫికేషన్ ద్వారానే చేయాలని యోగివేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.అమృత్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఐదు లక్షల మంది 5 లక్షల మంది నిరుద్యోగులకు కేవలం పోస్టు నోటిఫికేషన్ వేసి మా చదువును పూర్తిగా అవమానించడమేనని, ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం రెగ్యులర్ నిర్ణయం రెగ్యులర్ నిర్ణయం ఉపసంహరించుకొని నోటిఫికేషన్ ద్వారా మాత్రమే ఉద్యోగాలను భర్తీ చేయాలని సూచించారు.మా అభ్యర్థనను పరిగణలోకి తీసుకోకుండా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేసిన అది న్యాయస్థానాల్లో నిలబడదని మా హక్కుల కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. మేము ప్రతి విషయంపై ఆధారంతో సహా నిరూపించదానికి సిద్ధంగా ఉన్నామని, వీరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేసేవారు. ఎవరైనా సరే వస్తే చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. కాంట్రాక్టు లెక్చరర్ల నియామక ప్రక్రియ అంతా కుంభకోణాల మయమని వీరికి సంబంధించిన అప్లై చేసుకున్న వారి వివరాలు మెరిట్ లిస్టుల వివరాలు ఏఆర్జెడి ఆఫీస్ లో లేవని ఈ మొత్తం నియామకాల ప్రక్రియ పైన విచారణ చేపట్టాలని సూచించారు. ఈ విషయం పైన ఎలక్షన్ కమిషన్ వారు విచారణ జరిపి వారికి ఓటు హక్కు కల్పించిన కాలేజీ ప్రిన్సిపల్ లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అమరజీవికి ఘన నివాళులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారతదేశంలోని భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పోరాటంలో పొట్టి శ్రీరాములు కీలకపాత్ర పోషిం చారు. 1901 మార్చి 23న జన్మించిన ఆయన ప్రత్యేక తెలుగు మాట్లాడే రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన ఎడతెగని కృషి, నిరాహార దీక్షలు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించా యి. 1952 డిసెంబరు 15న పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహారదీక్ష విషాదకరమైన ముగింపుకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో జాప్యం వల్ల విసుగు చెందిన ఆయన తెలుగు మాట్లాడే రాష్ట్రం డిమాండ్పై దృష్టిని ఆకర్షించడానికి తన ప్రాణాలను త్యాగం చేయాలని నిర్ణయించుకున్నారు. డిసెంబరు 15న తాను నమ్మిన ఆశయ సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించే రోజు. అలాగే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక వ్యక్తి మరియు భారతదేశ మొదటి ఉప ప్రధాన మంత్రి మరియు హెూం మంత్రి అయిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ డిసెంబర్ 15, 1950న మరణించారు. ఆయన మరణంతో భారత దేశానికి ఒక శకం ముగిసింది, ఎందుకంటే ఆయన కీలక పాత్ర పోషించారు. డిసెంబర్ 15, 1950న, సర్దార్ పటేల్ 75 సంవత్సరాల వయస్సులో గుండెపోటుకు గురయ్యారు. అతని మరణం దేశానికి గణనీయమైన లోటు, మరియు భారతదేశం యొక్క రాజకీయ మరియు ప్రాదేశిక ఏకీకరణకు ఆయన చేసిన కృషికి అతని వారసత్వం జరుపుకుంటూనే ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, యువజన కాంగ్రెస్ సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మధు రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, ఎన్.ఎస్.యు.ఐ. మామిళ్ళ బాబు, శివ, హరి ప్రసాద్, ఆనంద్, సూర్యుడు, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-రామాపురం : ఆడుదాం ఆంధ్ర క్రీడలకు ఈనెల 26 తేదీ వరకు యువతీ యువకులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో హైదర్ వల్లి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15 తేదీ నుంచి గ్రామా సచివాలయంలో జరగవలసిన క్రీడలు ఈ నెల 26 వరకు ఆన్లైన్లో దరఖా చేసుకొనుటకు ప్రభుత్వం పొడిగించిందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 4561 మంది క్రీడలకు దరఖాస్తు చేసుకున్నారని ఆటలు చూడడానికి 1419 మంది ఆన్లైన్ చేసుకున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా 228 లకు క్రీడాకారులు కావాల్సి ఉండగా ప్రస్తుతం వివిధ రకాల 561 మంది ఆన్లైన్ చేసుకున్నారన్నారు. వాలీబాల్ కబడ్డీ కోకో బ్యాట్మెం టన్ క్రికెట్ క్రీడలు ఉంటాయన్నారు. గ్రామస్థాయిలో ఐదు రోజులపాటు క్రీడలు ఉంటాయని అనంతరం మండల స్థాయిలో క్రీడలు నిర్వహిస్తారన్నారు. అనంతరం నియోజకవర్గస్థాయిలో ఉంటాయని ఆయన తెలిపారు లకు క్రీడలకు ఆసక్తి కలిగిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకుంటే కుదరదు: ఏఐటీయూసీ



విశాలాంధ్ర-వేంపల్లె: అంగన్వాడీల సమ్మెను ఇచ్చిన చేయాలనుకుంటే కుదరదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వేంపల్లి లో అంగన్వాడీలు చేపట్టిన దీక్షకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలకు జీతాలు పెంచుతామని ఎన్నికలకు ముందు సీఎం జగన్మోహన్రెడ్డి వాగ్దానాలు చేశారని,. అధికా రంలోకి వచ్చాక వాగ్దానాలు మరచిపోయారనీ ఆరోపించారు. అంగన్వాడీ కార్యకర్తలకు నిరంతరం వివిధ పనులను ప్రభుత్వం అప్పగిస్తోందనీ పని భారం పెంచుతుందని,కనీస జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు గ్రాట్యూ టీ చెల్లిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. మన రాష్ట్ర ప్రభు త్వం కూడా సుప్రీంకోర్టు తీర్పును శిరసావహించి అంగ న్వాడీల న్యాయమైన సమస్య లను వెంటనే పరిష్కరిం చాల ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచని ప్రభుత్వం సంక్షేమ పథకాలను కూడా నిలిపి వేసిందని, రాష్ట్రంలో మళ్లీ జగనే రావాలని ప్రచారం జరుగుతుందని, చిరుద్యోగులకు, స్కీం వర్కర్లకు తీవ్ర అన్యాయం చేసిన జగన్ మళ్ళీ ఎందుకు రావాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బళ్లారి రామాంజనేయులు, బాలాజీ దస్తగిరి, అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

గామీణ వైద్యుల విషయంలో సీఎం జగన్ పునరాలోచించుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: పూర్వ కాలం నుంచి అందు బాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల గుర్తింపు కార్డు విషయంలో ముఖ్యమంత్రి జగన్ మరోసారి పునరాలోచించుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పాపన్న రాయల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి వైద్య రంగంలో గ్రామీణ వైద్యులు విశిష్ట సేవలు అందిస్తున్నారన్నారు. అటువంటి గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డు అందించే ప్రక్రియలో ఇంతవరకు ఏ ప్రభుత్వము మొగ్గు చూప లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల ఓట్లు కలిగి ఉన్నామన్నారు. ఈ ఓట్లన్నీ సీఎం జగన్ కి దక్కాలని మా ఆకాంక్ష అన్నారు. అందుకే గ్రామీణ వైద్యుల గుర్తింపు కార్డుల విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి పున సమీక్షించాలని, ఆ మేరకు అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున తాము కోరుతున్నామన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన లక్ష్మీ రెడ్డి, మన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను యువగలం పాదయాత్ర 222 వా రోజుకు చేరుకోవడంతో కొత్తూరు ఎస్ వి కన్వెన్షన్ వద్ద ఆయనను కడప తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలంకాంపల్లె లక్ష్మీ రెడ్డి సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డిలు కలిశారు.ఈ సందర్భంగా నారా లోకేష్ కడప లో టిడిపి పార్టీ కచ్చితంగా గెలవాలని అన్నట్లు ఆయన తెలిపారు. కడప ప్రజా అభిప్రాయం ప్రకారం గెలుపొందే వారికి టికెట్ ఉంటుందని అన్నట్టు తెలిపారు. అనంతరం లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ మా నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 222 రోజులు పూర్తి చేసుకోవడం సంతోష్ దగ్గ విషయం అన్నారు. యువ్వగలం పాదయాత్రలో ప్రజలు తండోపతండాలుగా పాల్గొంటున్నారని తెలిపారు. పాదయాత్ర మొదలు పెట్టినప్పటి నుండి అపూర్వ స్పందన కలుగుతుందని తెలిపారు. ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు, యువతకు భరోసా ఇస్తూ మా నాయకులు ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రబాబు అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయరామిరెడ్డి పాల్గొన్నారు.



విశాలాంధ్ర బుక్‌హౌస్‌ను ప్రారంభించిన సిఐ

విశాలాంధ్ర-మదనపల్లి: పుస్తకాలు చదవడం ప్రతి ఒక్కరు అలవాటు చేసు కోవాలని, మంచి పుస్తకం మంచి మిత్రుడి తో సమానమని మదనపల్లె వన్ టౌన్ సిఐ వల్లి బసు అన్నారు. శుక్రవారం స్థానిక మదనపల్లి పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఎదుట విశాలాంధ్ర బుక్ హౌస్ ను శుక్రవారం వన్ టౌన్ సీఐ వల్లి బసు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల జ్ఞాపకశక్తి తో పాటు సమాజంలో ఎదుగుదల కు దోహద పడతాయని అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తోపు కిష్టప్ప మాట్లాడుతూ పుస్తకాలతో స్నేహం చేస్తే పుస్తకం ఒక మంచి సమాజం వైపు నడిపి స్తుందన్నారు. యువత విద్యార్థులు పుస్తక పఠనం వైపు ప్రయాణం చేయాలని సూచించారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరు మూడు రోజులు పాటు స్థానికంగా ఉన్న విశాలాంధ్ర బుక్ హౌస్ లో పుస్తకాలు కొనుక్కొని పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తోపు కృష్ణప్ప, శ్రీనివాస గౌడ్, హెచ్ సి రామ్మూర్తి, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

ధర్నాలో అంగన్వాడీ సిబ్బంది

విశాలాంధ్ర-రామసముద్రం: గడచిన మూడు రోజుల నుండి మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు మూతపడ్డాయి సిబ్బంది తమకు వేతనాలు పెంచాలని తమ సమస్య పరిష్కరించాలని ధర్నాలోకి వెళ్లిపోయారు. అయితే అంగన్వాడి సిబ్బంది ఊహించని విధంగా శుక్రవారం మండలంలోని 61 అంగన్వాడి కేంద్రాలు తెరుచు కున్నాయి. సంబంధిత సచివాలయల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులు అంగన్వాడి భవనాలను తెరిచారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పౌష్టికాహారం కోడిగుడ్లు లెక్క కట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము కేంద్రాలను తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు.

గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :ఎమ్మెల్యే నవాజ్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి: గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారతీయ అంబేద్కర్ సేన నిర్వహించిన 18వ గుండె వైద్య శిబిరంలో మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ భారతీయ అంబేద్కర్ సేన బాస్ 18వ ఉచిత గుండె వైద్య శిబిరం స్థానిక టమోటా మార్కెట్ యార్డ్ నందు జరిగింది. నారాయణ హృదయాలయ వైద్య బృందంతో కలిసి భారతీయ అంబేద్కర్ సేన ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ వైద్య శిబిరానికి ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిథిగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల బారినపడే వారి సంఖ్య విపరీతంగా పెరిగిందని, కావున ప్రతి ఒక్కరూ తరచుగా గుండె పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గుండె జబ్బులు ఉన్నవారికి ప్రభుత్వం డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ ఉచితంగా చికిత్సలు అందిస్తున్నదని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం నారాయణ హృదయాలయ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ బాబు మాట్లాడుతూ ఆధునిక వైద్యంలో గుండె జబ్బులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, ఉందని, గుండె జబ్బులను ముందుగా గుర్తిస్తే, ప్రాణాపాయ స్థితి నుండి సులభంగా కాపాడుకోన్నారు. అనంతరం బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ బాస్ సంస్థ, నారాయణ హృదయాలయ వారితో కలిసి ఇప్పటివరకూ 18 ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని, వీటన్నిటికీ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని చెప్పారు. బాస్ నిర్వహించిన గుండె వైద్య శిబిరాల్లో ఆరువేల మందికి పైగా స్క్రీనింగ్ చేయడం జరిగిందని, గుండె జబ్బులున్నట్లు నిర్ధారణ కాబడిన ఐదొందల యాభై మందికి కోలార్ లోని, నారాయణ హార్ట్ సెంటర్ నందు శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని చెప్పారు. మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తట్టి శారద శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, 158 మందికి వైద్యులు స్క్రీనింగ్ చేశారని, ఇందులో 6 మందికి గుండె జబ్బులు ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని, వారిని కోలార్ లోని నారాయణ హార్ట్ సెంటర్ కు రెఫర్ చేశారని, అక్కడ వారికి డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో క్లినికల్ కార్డియాలజిస్టు డాక్టర్ కిరణ్ కుమార్, టెక్నిషన్లు నరేష్, మనోజ్, అంజిత, దీపు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ చాట్ల బయన్న, మునిసిపల్ కౌన్సిలర్లు వెంకటరమణ, ఇర్ఫాన్, రఫీ లతోపాటు బాస్ నాయకులు పోతబోలు రెడ్డెప్ప, బురుజు లక్ష్మీనారాయణ, ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, పి. రవిశంకర్, రెడ్డిప్రసాద్, కృష్ణ, గంగాధర్, గిన్నెల మనోహర్ రెడ్డి, రాయల్ సూర్య, సొన్నికంటి రెడ్డెప్ప, తెట్టు శ్రీనివాసులు, వివేకానంద ఆశయం ఫౌండేషన్ సభ్యుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మూడు జిల్లాల వైయస్సార్సీపి జోనల్ ఇన్చార్జిగా చక్రధర్

విశాలాంధ్ర-పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం చిత్తూరు, అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల జోనల్ ఇన్చార్జిగా పీలేరు కు చెందిన వైసిపి యువ నాయకులు సుంకర చక్రధర్ (చక్రి) ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది. సుంకర చక్రధర్ తొలి నుంచి పెద్దిరెడ్డి కుటుంబానికి నమ్మిన బంటుగా, విధేయతగా ఉంటు వైసీపీ పార్టీ బలోపేతాన్ని చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అదేవిధంగా విద్యార్థి విభాగంలో పనిచేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారంతోపాటు పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి జోనల్ ఇన్చార్జి పదవి కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ ఈ పదవి నియమించడానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి లకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

అంగన్వాడీ వర్కర్లుకి పీలేరు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-పీలేరు: అంగన్వాడీ వర్కర్లుకి పీలేరు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని జెఎస్ పి ఇంచార్జి బెజవాద దినేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దినేష్ మాటలాడుతు సీఎం జగన్ రెడ్డి 20 కిలోమీటర్లు ప్రయాణం కోసం 200 కిలోమీటర్లు నుండి హెలికాప్టర్ తెపించుకోవడానికి మాత్రం నిధులు ఉంటాయిగాని, అంగన్వాడీలో పనిచేసేవారికి 6 నెలలనుండి జీతాలు ఇవ్వడానికి మాత్రం ఖజానాలో డబ్బులు ఉండవా అని తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీ వర్కులతో పెట్టుకొని ఏ ప్రభుత్వం బాగుపడినట్లు చరిత్రలో లేదని తెలిపారు. చిన్నపిల్లలకు పురుగులు పడిన ఆహారం పంపిణి చేస్తున్నవ్ ఈ వైసీపీ ప్రభుత్వానికి ఇక మూడు నెలలో ఇంటికి వెళ్లడం ఖాయమని తెలిపారు. అదే విధంగా మరో 3 నెలలో జనసేన, టీడీపీ ప్రభుత్వనిని జ్యోష్యం తెలిపారు. నూతన ప్రభుత్వం రాగానే అంగన్వాడీ వర్కుల సమస్యలు తీరుస్తామని పేర్కొన్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-పీలేరు: -రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని పీలేరు మండల టీడీపీ మైనారిటీ ఉపాధ్యక్షులు మొద్దీన్ బాషా (బుజ్జు) తెలిపారు. శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 251, 258 బూత్ లో ఇంటింటికి తిరుగుతు ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ప్రత్యేకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3000 రూపాయలు, 18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 15వేల రూపాయలు, ప్రతి రైతుకు ప్రతి ఏటా ప్రతి ఎదాది 20వేల రూపాయలు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి ప్రత్యేకంగా రక్షణ కల్పించడం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని తెలుగుదేశం పార్టీ పెట్టిన మానిఫెస్టోలో మాట ప్రకారంగా నిలబెట్టుకుంటుందని ప్రజలు ఆదరించి తమనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటా ప్రచారంలో బూత్ కమిటీ మెంబర్స్ షేక్ నౌలాక్ భాష, షేక్ మొద్దీన్ భాష (బుజ్జు) తతితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, కార్మికుల మధ్య చిచ్చు పెట్టకండి

విశాలాంధ్ర-పీలేరు: -అంగన్వాడీ న్యాయమైన సమస్యలను చర్చలు ద్వారా పరిష్కరించ కుండా సమ్మెను నిరుగార్చే విదంగా, ఉద్యోగులు, కార్మికుల మధ్య ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికార పార్టీ నాయకులు, పోలీస్, ఎంపీడీవో, ఎమ్మార్వో, సచివాలయ కార్యదర్శులు, యానిమేటర్స్ మంద బలంతో అంగన్ వాడీ కేంద్రాల తాళాలు పగలకొడితే చూస్తూ ఊరుకోమని ఉద్యమాల ద్వారా తగిన బుద్ది చెపుతామని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రామయ్య, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 4వ రోజు పీలేరు అంగన్వాడీ ప్రాజెక్టు వద్ద ఏఐటీయూసీ, సిఐటీయు అంగన్వాడీ సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు జీతాలు పెంచుతామని ఎన్నికలకు ముందు సీఎం జగన్మోహన్‌రెడ్డి వాగ్దానాలు చేశారు. అధికా రంలోకి వచ్చాక వాగ్దానాలు మరచిపోయారని ఆరోపించారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచని ప్రభుత్వం సంక్షేమ పథకాలను కూడా నిలిపివేసిందని, రాష్ట్రంలో మళ్లీ జగనే రావాలని ప్రచారం జరుగుతుందని, చిరుద్యోగులకు, స్కీం వర్కర్లకు తీవ్ర అన్యాయం చేసిన జగన్ మళ్ళీ ఎందుకు రావాలని ప్రశ్నించారు. అంగన్వాడీ సెంటర్లు తాళాలు పగలకొడితే సమస్యలు పరిష్కారం కావని, సచివాలయ ఉద్యోగులు, కార్మికులు, అంగన్వాడీల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో విఓఏ ల సంఘం నాయకులు శారదమ్మ, రూపారాణి, సుహాసిని, శోభ, సరలమ్మ, శారద, యల్లమ్మ, నాగరత్నమ్మ, రామేశ్వరి, ఈశ్వరమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ లో ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు శనివారం రోజున ఫ్రెషర్స్ డే ను జరుపుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా న్యూ ఢిల్లీ లోని డి.ఆర్.డి.ఓ డైరెక్టర్ జనరల్ ఏం. కె హద పాల్గొంటున్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులు ఆటపాటలతో మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తారని ఆయన అన్నారు. కార్యక్రమం సాయంత్రము 4.30 కు ప్రారంభమవుతుందని ఆయన అన్నారు.

సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-పీలేరు: - గ్రామీణ సాంప్రదాయ కళలను ప్రభుత్వం కూడా ప్రోత్సహించాలని గురువు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తొలుత పీలేరులో జరిగిన గ్రామీణ సాంప్రదాయ కళల యొక్క నృత్యాలు తరువాత వెదురుకుప్పం మండలం మొండి వెంకన్న పల్లెలో శారదా మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువ బృందం చే గురువు రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో చెక్కభజన, కోలాటాలు ప్రదర్శన జరిగింది. భజన మండలి యువకులు భక్తి గీతాలు లయబద్ధంగా నాట్యం చేశారు. నాట్య ప్రదర్శన చేస్తూ ప్రేక్షకులకు ఆనందాన్ని ఉబ్బరపరిచారు. సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ అంతరించిపోతున్న గ్రామీణ సాంప్రదాయాలను యువకులను పరిరక్షించు కోవాల్సిన సమయం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి యువ కళాకారుల పట్ల గ్రామీణ ప్రాంతాలలో ఉట్టిపడే కళ కళల యొక్క సాంప్రదాయాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శారదా మహిళా మండలి కోఆర్డినేటర్ శారద, శ్రీనివాసులు, కళాకారులు సంయుక్తంగా గురువు రామకృష్ణారెడ్డిని శాలువాలతో సత్కరించారు. అలాగే గ్రామస్తులు యువ కళాకారులు వేసిన చెక్కభజనలు, కోలాటాలు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

దొంగ ఓటరు లిస్టుపై చర్యలు చేపట్టండి

టిడిపి నాయకులు తాసిల్దార్ కు వినతి



విశాలాంధ్ర-గుర్రంకొండ: తక్కువ వయసు ఉన్న వారిని వాలంటీర్లు ఓటర్ల జాబితాలో నమోదు చేయించారని. సహకరించిన వాలంటీలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని. టిడిపి నాయకులు శుక్రవారం తహసీల్దార్ ఖాజాబీకి వినతి .పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కొత్తగా నమోదైన ఓటర్ల జాబితా పై ఉన్నతాధికారులతో విచారించి అనరులైన ఓట్లను, బయట ప్రాంతాలలో ఉన్న ఓట్లను తొలగించాలని. చట్టపరమైన న్యాయపరమైన 1950 ఆక్ట్ ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ ఎజాజ్ అహ్మద్ పార్టీ అధ్యక్షుడు నాయని జగదీష్ హరి ప్రసాద్ నాయుడు మురళి క్రాంతి బయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఆకేపాట తిరుమల పాదయాత్ర

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని ఆకేపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం వేద పండితులు మంగళ వాయిద్యాలు మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి కల్యాణం జరిగింది. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి 21వ తిరుమల మహా పాదయాత్ర సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుర్గాయపల్లి మల్లికార్జున రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్ బాబు, ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, ఆకేపాటి మురళి రెడ్డి, రంగారెడ్డి లతోపాటు వైసీపీ నాయకులు మదన్ రెడ్డి , లతోపాటు నాయకులు ప్రజలు స్వామి వారి కల్యాణాన్ని తిలకించి పరవశించారు కళ్యాణ అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన ప్రసాదం స్వీక దించారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభమైన ఆకేపాటి అమరనాథరెడ్డి 21వ తిరుమల మహా పాదయాత్ర లో పాల్గొని ఆకేపాటికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆకేపాటితోపాటు మహా పాదయాత్రలు పాల్గొని కొంత దూరం నడుచుకుంటూ అడుగులు అడుగులు కలిపారు. ఆకేపాటి గ్రామము నుంచి రాజంపేట వస్తున్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాద యాత్రకు గ్రామ గ్రామాన మహిళలు మంగళహార తులు పట్టి ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర మన్నూరు ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకోగానే మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి , వైస్ చైర్మన్లు రవి, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్ లు ఘన స్వాగతం పలికారు. రాజంపేట పట్టణంలో గోవింద నామ స్మరణలతో మారు మోగింది. గోవిందమ్మల ధరించిన భక్తులు గోవిందా గోవిందా అంటూ పాదయాత్రగా తరలివచ్చారు.

అంగన్వాడి పాఠశాలను ప్రారంభించిన అధికారులు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలో 13 గ్రామపంచాయతీ పరిధిలోని 65 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఈ అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లు. ఆయాలు. తమ డిమాండ్ కోసం ప్రభుత్వం వ్యతిరేకంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గత మూడు నాలుగు రోజులు నుంచి ధర్నాలు నిర్వహిస్తున్నారు. అయితే శుక్రవారం రామాపురం మండలంలోని 65 అంగన్వాడి కేంద్రాలు ఉండగా 28 అంగన్వాడి కేంద్రాలను లక్కిరెడ్డి పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నపు విశ్వనాథ్ రెడ్డి తోపాటు ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు. అంగన్వాడి సూపర్వైజర్లు. పద్మజ. సుజాతమ్మ. హుస్సేనమ్మలు. అంగన్వాడి కేంద్రాలకు బీగాలను పగలగొట్టి ప్రారంభించారు. ఎందుకు సంబంధించి అంగన్వాడి పాఠశాలకు పర్యవేక్షణగా సచివాలయ సిబ్బంది. ఆయాలకు సంబంధించి డ్వాక్రా సభ్యులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. మధ్యాహ్నం 1 గంట లోపు అన్ని కేంద్రాలు ఓపెన్ చేస్తామని వారు తెలిపారు. అయితే ఈరోజు శుక్రవారం మండలం లోని 65 కేంద్రాలను ఓపెన్ చేస్తామని అధికారులు చెప్పగా 28 కేంద్రాలకే పరిమితి అయ్యాయి మిగిలిన కేంద్రాలు కూడా రేపటికి రేపటిలోగా ప్రారంభిస్తామని తెరిపిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అంగన్వాడి సూపర్వైజర్లు డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తాం

- జగనన్నతో చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జేసీ

విశాలాంధ్ర-రాయచోటి: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ పర్హాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు శుక్రవారం సంబేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారమే.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ది అందిస్తోందన్నారు. గ్రామస్థాయిలో చిన్న చిన్న సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధ, శుక్రవారం నాడు ఒక్కొక్క మండల కేంద్రంలో "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా జాయిం ట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాయ చోటి ఆర్డిఓ రంగస్వామి లు స్వయం గా అర్జీలు స్వీకరించి పరిష్కారం కొరకు వాటిని సంబం ధిత శాఖల అధికారులకు అందజేశారు మండల వ్యాప్తంగా 27 అర్జీలు రాగా అందులో 26 అర్జీలు భూ సమస్యలు దారి సమస్యలపై వచ్చినట్లు తెలిపారు ఒక అర్జీ మాత్రం పిఎన్ కాలనీ సచివాలయ మంజూరుకు వచ్చినట్లు తెలిపారు. మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, వామపిడి మద్దిలేటి తహసిల్దార్ మహేశ్వరి బాయ్, ఎంపీపీ నాగ శ్రీలక్ష్మి, ఎంపీడీవో నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్, సివిల్స్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం కెరియర్ గైడెన్స్, సివిల్స్ పరీక్షల సన్నద్ధత అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్ర మాన్ని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కే.పీ.వి సుబ్బయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల నుండి అనూహ్య స్పందన లభించింది . ఈ కార్యక్రమానికి అఖిలభారత సర్వీసుల విజేత సి. ఎస్ . బి ఐ. ఏ. ఎస్ అకాడమీ ఫౌండర్ మల్లవరపు బాలలత హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా భయం వీడి సిద్ధపడాలని, భయం వీడితే విజయం మీదేనని అభిప్రాయపడ్డారు. ఏ స్థాయి పోటీ పరీక్ష రాయాలనుకున్న వాటికంటే చిన్న ఉద్యోగాల పరీక్షలకు కూడా హాజరైతే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. సిలబస్ పై స్మార్ట్ ఆలోచించి పరీక్ష ప్రిపరేషన్ రూపొందించుకోవాలని, ప్రతి అంశంపై సొంత నోట్స్ రాసుకుని సంక్షిప్తత పాటించాలని సూచించారు. సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకొని ఎంచుకున్న సబ్జెక్టు పై పట్టు సాధించి పోటీ పరీక్షలలో విజయం సాధించాలని తెలియజేస్తూ తన అకాడమీలో శిక్షణ పొందిన అభ్యర్థులందరూ సాధారణ స్థాయికి చెందిన వారేనని. కావున యువత దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అసాధారణ విజయాలను అందుకోవా లని అభిలాషించారు. శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కే .పి .వి సుబ్బయ్య మాట్లాడుతూ 22 సంవత్సరాల నుండి రాయచోటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ, ఉత్తమ ఫలితాలను సాధిచామని, ఇంజనీరింగ్ కళాశాలలో అత్యుత్తమ బోధన సౌకర్యాలు కల్పించడానికి న్యాక్, అటానమస్ ప్రక్రియను వేగవంతం చేశామని తెలియ జేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి లాభార్జన లేకుండా ఎంతోమంది విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యా అవకాశాలను కల్పించి, ఉద్యోగ అవకాశాలను కల్పించిన శ్రీ సాయి విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు, బ్యాంకింగ్, సాఫ్ట్వేర్, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైయసన్ ఆఫీసర్ ఆఫ్ గవర్నర్ టి. వి. నరసింహం, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .బాలాజీ, విఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నరసింహ రెడ్డి, ఆంజనేయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్స్, 3000 మంది విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని ఆకేపాడు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆల యంలో శుక్రవారం వేద పండితులు మంగళ వాయి ద్యాలు మంత్రోచ్ఛారణ ల నడుమ అత్యంత వైభవోపేతంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి కళ్యాణం జరిగింది. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి 21వ తిరుమల మహాపాదయాత్ర ప్రారంభం సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవానికి రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుర్గాయపల్లి మల్లికార్జున్ రెడ్డి, అమర్నాథరెడ్డి సోదరులు ఆకేపాటి మురళి రెడ్డి ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, ఆకేపాటి రంగారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ఓబులం లక్ష్మీకర్ రెడ్డి (చిన్న రెడ్డి), వైసీపీ నాయకులు గాలివీటి మదన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీనివాసులు శ్రీకాంత్ రెడ్డి లతో పాటు కడప మేయర్ సురేష్ బాబు జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు, రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పలువురు అధికారులు సిబ్బంది వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పరవశించారు. కళ్యాణ అనంతరం నిర్వహించిన అన్న దాన కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రారంభమైన ఆకేపాటి 21వ తిరుమల మహా పాద యాత్రలో పాల్గొని ఆకేపాటికి పూల మాలు వేసి ఘన స్వాగ తం పలికారు. అనంతరం ఆకేపాటితో పాటు పాదయాత్ర లో పాల్గొని కొంత దూరం నడుచుకుంటూ వెళుతూ అడుగులు కలిపారు. ఆకేపాడు నుంచి రాజంపేటకు వస్తున్న ఆకేపాటి పాదయాత్రకు గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర మన్నూరు ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకోగానే రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ఘన స్వాగతం పలికి అక్కడ నుంచి ఆకేపాడుతో కలిసి మన్నూరు ఆర్టీసీ బస్టాండ్ మార్కెట్ అమ్మవారి శాల మీదగా రాజంపేట పాత బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. పట్టణంలో కూడా ఆకేపాటికి పలువురు ఘన స్వాగతం పలికి పాదయాత్ర భక్తులకు పలు రకాల పనులను పంపిణీ చేశారు.

తాళాలు పగలగొట్టి అంగన్వాడి సెంటర్లు తెరిచిన అధికారులు

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లె మండ లంలోని దేవపట్ల బొగ్గుల వారి పల్లి అంగ న్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి అధికా రులు తెరిచారు అంగన్వాడి సిబ్బంది సమ్మెలో ఉండడంతో ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల బాధ్యతను సచివాలయ సిబ్బందికి అప్పగిం చింది అందులో భాగంగా శుక్రవా రం దేవపట్ల అంగన్వాడి కేంద్రాన్ని సూప ర్వైజర్ నాగరత్నమ్మ వీఆర్వో రియాజ్ పంచా యతీ కార్యదర్శి భాస్కరాచారి సమక్షం లో తాళాలు పగలగొట్టి అందుబాటులోకి తీసుకొ చ్చారు. రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బంది కి అప్పగించారు నేటి నుండి అంగ న్వాడి సేవలుఅందుబాటులో ఉంటాయన్నారు.

షాహీద్‌కు ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర–యర్రగుంట్ల : వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్య దర్శిగా బాధ్య తలు స్వీకరిం చిన ఆర్ఎస్ షాహీద్‌ను స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి అభినందించారు. శుక్రవారం షాహీద్ తన మిత్రబృందంతో ఎమ్మెల్యేను ఆయన స్వగృహం లో కలుసు కున్నారు. ఈ సందర్భంగా షాహీద్ ఎమ్మెల్యేను దుశ్శాలు వలు, పూలమాలలతో సత్కరించి తనకు పదవి దక్కేందుకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సైతం షాహీద్‌ను అభినందిస్తూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకు పునరంకితం కావాలని సూ చించారు. విలువలతో కూడిన రాజకీయ మార్గంలోనే పయనించడం ద్వారా ప్రజల మన్ననలు పొందాలనని సూ చించారు. ఎమ్మెల్యే షాహీద్‌కు మిఠా యిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజక వర్గ వైసీపీ విద్యార్థి విభాగం కన్వీనర్ అబ్దుల్‌ఖాదర్‌తో పాటు మహబూబ్‌బాషా, ఆర్.ఎస్. ఖాదర్‌వలి పాల్గొన్నారు.

గ్రామాలకు చేరుతున్న అయోధ్య అక్షింతలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రమైన సుండుపల్లెకు వచ్చిన అయోధ్య రామాలయ అక్షింతలు శుక్రవారం నుంచి గ్రామాలకు తరలుతున్నాయి. సుండుపల్లె రామాలయం లో పూజలు చేసిన అక్షింతలను ప్రతి ఇంటికి చేర్చుటలో భాగంగా భక్తులు వాటిని వేర్వేరుగా చిన్న చిన్న బ్యాగుల్లో వేసి గ్రామాలకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమం లో గోవింద గురుస్వామి ధర్మ రాజు,మోహన్, ప్రసాద్, అయ్యప్ప గురు స్వామి నాగరాజ,భక్తులు రెడ్డయ్య, జయ రామ్, సత్య నారాయణ నాయుడు, సుబ్బరామ రాజు, జనార్ధన నాయుడు,శ్రీరాములు,మహిళలు పాల్గొన్నారు.

కలిసికట్టుగా టిడిపి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తాం

విశాలాంధ్ర–గాలివీడు: రాబోవు సాధారణ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపున కు అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని రాజంపేట పార్లమెంటరీ టిడిపి నేత సుగావాసి సుబ్రహ్మణ్యం రాయ చోటి నియోజకవర్గం టిడిపి నేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని తూముకుంట పంచాయతీలో రెడ్డివారి పల్లెలో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సాధారణ ఎన్నిక లలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.టిడిపి అధిష్టానం రాయ చోటి అసెంబ్లీకి గాని రాజంపేట పార్లమెంటు స్థానానికి ఎవరికి టికెట్ ఇచ్చినా తాము కలిసి అభ్యర్థుల విజయానికి దోహదపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి, కదిరెడ్డి నాయుడు ,రామ్మోహన్ నాయుడు,ప్రభాకర్ నాయుడు, శివప్ప నాయుడు ,తదితరులు పాల్గొన్నారు.

ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ అవార్డు అందుకున్న భార్గవాచారి

విశాలాంధ్ర–రామాపురం: ఈ నెల అరబిందో అత్యవసర మెడికల్ సర్వీసెస్108 సౌజన్యంతో సాంకేతిక బాగస్వామ్యు లు లండన్ వైద్య బృందం చే హైదరాబాద్ లో జరిగిన శిక్షణా శిబిరంలో అన్నమయ్య జిల్లాకు చెందిన టి భార్గవా చారి పాల్గొన్నారు. ఈ శిక్షణలో మాతా శిశు సంరక్షణలో సహాయ పడటం వంటి అంశాలపై వివరించారు.ఈ కార్యక్ర మంలో హెడ్ దా సునీల్ బాబు, పరశురాం, మహిపాల్ తో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి 16 మంది జెటిఓలు హాజర య్యారు. శిక్షణా కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా తరపున టి భార్గవాచారికి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ అవా ర్డును యూకే దేశానికి చెందిన డాక్టర్ లిసా యూకే ప్రతి నిధులు డాక్టర్ సునీత డాక్టర్ లీచ్చేడ్ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్నారు. భార్గవాచారిని సహ ఉద్యోగులు అభినందించారు.

డిహెచ్‌పిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర–కడప రూరల్ : కడప నగరంలో జనవరి 5, 6 తేదీలలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం చిలకల బావి దగ్గర డిహెచ్పిఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా మహాసభ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యల పైన ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి ఎప్పటికప్పుడు స్పందించి పోరాటాలు నిర్వహిస్తున్నదన్నా రు. జనవరి 5, 6 తేదీల్లో జరిగే ఈ జిల్లా మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాల పైన చర్చించి నూతన నాయ కత్వం ఎన్నుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొం దించుకోవడం జరుగు తుందని అందుకు ఈ జిల్లా మహ సభలను జయప్రదం చేయాలని జిల్లాలోని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కృషి చేయాలని వారు కోరా రు. రాష్ట్రంలో దేశంలో దళితులకు పైన జరిగే దాడులు అన్యాయాలకు వ్యతిరేకం గా దళిత హక్కుల పోరాట సమితి రాజీలేని పోరాటాలు చేయాలనిఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య దర్శి కామ్రేడ్ గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ కానగల మునెయ్య, బాలు, పగిడి వెంకటరమణ, జిల్లా నాయకులు, మిద్దూరి ప్రసాద్, పెంచలయ్య, మునిరత్నం పాల్గొన్నారు.

ఆటో వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర–పోరుమామిళ్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి జీవో 21,31 లను తక్షణమేరద్దు చేయాలని ఏఐటీయూసీ కడప జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ డిమాండ్ చేశారు. కడప జిల్లా పోరుమామిళ్ళ పట్టణంలో ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరే షన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మోకాళ్ళ మీద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీగా పెంచినడీజిల్ పెట్రోలు,వంట గ్యాస్, విద్యుత్ చార్జీలు ధరలు తగ్గించి ,డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించా లని డిమాండ్ చేశారు. నేడు ఆటో డ్రైవర్లు కుటుంబాలు అగమ్యగోచరంగా తయారయ్యాయ న్నారు.అద్దె ఇళ్లల్లో ఉంటున్నామని, ఆటోను తోలగ వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు కూడా సరిపోలేదని, బాడుగలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం మా మొర్రను ఆలకించి ఆటో వర్కర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవా లనికోరారు. రాష్ట్రవ్యాప్తం గా ఉన్న ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్ల కు పిఎఫ్,ఈ.యస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేవిదంగా చూడాలని కోరారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇన్సూరెన్స్ రేట్లు తగ్గించాలని, బిఏ, బీకాం, ఎంఏ చదువుకొని ఎలాంటి ఉపాధి లేక ఆటో నడుపుతున్న కార్మికులకు ఈ ప్రాంతంలో ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, సహాయ కార్యదర్శి కేశవ, ఆటో యూనియన్ నాయకులు చంద్ర, అన్వర్, నరసింహులు, సుబ్బు, మాజీ గౌరవాధ్యక్షులు ఈశ్వరయ్య, గోపన్న, కాసిం, పిచ్చయ్య, రామయ్య, అధిక సంఖ్యలో ఆటో నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర–కొండాపురం: అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా కొండాపురంలో చేపట్టిన అంగన్వాడీల సమ్మె 4వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు తెలుగుదేశం పార్టీ, సీపీఐ, ఏఐటీయూసీ, బీజేపీ పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఈ సంధర్భంగా వారు మాట్లాడు తూ అంగన్వాడీ టీచర్ల, ఆయాల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎ. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీ నర్ నాగేశ్వరరెడ్డి, రామ సుబ్బారెడ్డి, కడప పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అరుణ్‌కుమార్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి మనో హర్‌బాబు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, టీడీపీ మహిళా అధ్యక్షురాలు పద్మజ, ఐటీడీపీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, గిరీష్‌నాథ్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించేంతవరకు సెంటర్లను తెరవనివ్వం

విశాలాంధ్ర -సుండుపల్లె : మాకు రావాల్సిన బకాయి లు చెల్లించేంతవరకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చేంత వరకు సెంటర్లను తెరవనివ్వమని అంగన్వాడి వర్కర్స్ వెల్ఫేర్ సెంటర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగేశ్వరి మరియు ఏఐటీయూ కార్మికులతో కలిసి.. టి సుండుపల్లె పట్టణ కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని సచివాలయ సిబ్బందితో కలిసి తీరుస్తుండగా కార్మికులు మరియు పిల్లల తల్లిదండ్రులు వారిని అడ్డుకున్నారు.మాకు ఇన్ని సంవత్సరాల నుండి అంగన్వాడీలే మాకు పిల్లలకు బాగా చదువులు చెప్పి నాణ్యమైన భోజనాలు పెట్టారని అలాంటి వారిని కడుపు కొట్టి సచివాలయ సిబ్బందిని నియమించడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని తల్లిదండ్రులు తిరగబడ్డారు. ఏమి చేయలేక ప్రభుత్వ ఉద్యోగులు వెన్నుతిరిగారు. ఈ సందర్భంగా నాగేశ్వరి మాట్లా డుతూ సుండుపల్లెలో నాలుగ వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా న్యాయ మైన డిమాం డ్లను పరిష్కరిం చాలని నాలు గు రోజులుగా నిర్వాదిక సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం కార్మికుల పట్ల కక్ష సాధింపు ధోరణి కొనసాగిస్తుందని.ఇన్ని రోజులు అంగన్వా డీ కార్య కర్తల దగ్గర వ్యక్తి చాకిరి చేపించుకొని ఇప్పుడు ప్రభు త్వం ఏ మోహం తీసుకుని సచివాలయం ఇబ్బంది దగ్గర పని చేయించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి కాకుండా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అంగన్వాడీలపై దౌర్జన్యం చేయడం సిగ్గుచేటు– రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓనిమల్ల రంగారెడ్డి: అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం రాక్షసంగా ప్రవర్తిస్తుందని సెంటర్ల తాళాలను పగలకొట్టి మరి దౌర్జన్యం చేయడం సిద్ధిపేట అని పాదయాత్రలో ఇచ్చినటు వంటి హామీలు నెరవేర్చకుండా మాయమాటలు చెప్పి తప్పించుకోవడం అంతకన్నా సిగ్గుచేటు అని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం మిచ్చి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి సంఘీభావంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాతయ్య నాగలేష్ జనసేన నాయకులు రామా శ్రీనివా సులు పెంచలయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

విశాలాంధ్ర – కమలాపురం : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలోస్థానిక కోదండ రామాలయం నందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. రాష్ట్రపిత అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు "పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి" ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించినారు. కడప జిల్లా పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి సురేష్ మాట్లాడుతూ రాజధానిలో ఒక స్మృతి వనం ఏర్పాటు చేసి ఒక పెద్ద విగ్రహం ఏర్పాటు చేయాలని, అలాగే భారత రత్న అవార్డు ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు లు కామిశెట్టి రమణ య్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సుబ్రహ్మ ణ్యం,శేఖర్, ఆర్యవైశ్య నాయకులు గోపాలకృష్ణ నరసిం హ, యుగంధర్, జనార్ధన్,సుధీర్ కృష్ణ,రాము, కిషోర్, సుబ్బారావు, విష్ణు, పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి వర్ధంతి

విశాలాంధ్ర–పులివెందుల: పట్టణ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ గారు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి నివాళు లు అర్పించారు, అనంతరం అసోసి యేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాన్ని సవివరంగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, కుమారి పావన దీప్తి, ఎన్. వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీరా

విశాలాంధ్ర–పులివెందుల: పులివెం దు లకు చెందిన గంగుల వీరాంజనే యులు వైసీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితుల య్యారు. ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి', కడప పార్లమెం టు సభ్యుడు 'వైఎస్ అవినాష్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ "శ్రీ వైయస్ మనోహర్ రెడ్డి, కుప్పం ప్రసాద్, సహకరించిన మిత్రు లు, శ్రేయోభిలాషులకు వీరాంజనేయు లు అభినందనలు తెలిపారు.